## యజమానుని కలిసికో

# సువార్తికులకు - ఉపదేశకులకు సూచన

దాదాపు ఏడు సంవత్సరాల క్రిందట, ట్రూత్ ఫర్ టుడే - ''సంవత్సరంలో బైబిలుగుండా'' పయనించడం అనే ఒక ప్రత్యేకమైన బైబిలు స్టడీ ప్రోగ్రామును రూపించింది. ఈ సమాచారమంతా రెండు ప్రత్యేక సంచికల్లో ప్రచురింపబడింది: ''పాత నిబంధన పరిచయం'' (జూన్ 1993), ''క్రొత్త నిబంధన పరిచయం'' (జూలై 1993). అయితే ట్రూత్ ఫర్ టుడే యొక్క ''యజమానుని కలిసికో'' - అనే ఈ సంచికలో బైబిలు స్టడీ ప్రోగ్రాంతో - మరికొన్ని సంగతులను పంచుకోగోరుతున్నాం. క్రీస్తు యొక్క జీవితాన్ని గూర్చి యిది సంవత్సరం పొడుగున చదివే ప్రోగ్రాం అయ్యింది. ''ఒక సంవత్సరంలో బైబిలు గుండా'' - అనే దానికి వెనువెంట నడిచేదిగా ఈ ప్రోగ్రామును ఉపయోగించుకోవచ్చు! లేదా దీన్ని దీనిగానే ఉపయోగించుకోవచ్చు.

ముందటి కార్యక్రమాల్లా, ''యజమానుని కలిసికో'' అనేది - ప్రారంభ యువకుల మొదలు, పెద్దవారి వరకు గల క్లాసులన్నింటిలోనూ ఉపయోగింపబడేలా రూపింప బడింది. ఆదివారపు ఉదయ ప్రసంగాలతో యిది కలిసి ఉపకరిస్తుంది. ఇది సెంట్రల్ కేబర్న్ క్రీస్తుసంఘంలో తయారు చేయబడింది. మా యౌవనులకు, పెద్దవారికి సంబంధించిన తరగతుల్లో బైబిలంతటిగుండా పయనించిన తరువాత, మరు సంవత్సరం - క్రీస్తు జీవితాన్ని గూర్చి పఠించడానికి పూనుకొన్నాం. ఇందులో పలురకాలైన పద్ధతులను పరికించిన తరువాత, క్రీస్తుయొక్క జీవితానికి సంబంధించి, ఆయన సశరీరుడుగా ప్రత్యక్షం కాకమునుపటినుండి - ఆరోహణుడయ్యే వరకుగల సమాచారమంతటికిని - కాలక్రమంలో సూచించే పద్ధతిని ఉపయోగించబూను కున్నాం. మా ఈ పఠనానికి, ''ది ఫోర్ ఫోల్డ్ గాస్పల్[1]'' అనే J.W. McGarvey (మెగార్వే) యొక్క రచన ఆధారంగా ఉంది. ఆ పుస్తకంలో నాల్గు సువార్త రచనలను సమన్వయపరచిన తీరు కన్పిస్తుంది.

ఈ సువార్త రచనల సమన్వయంలో - మత్తయి, మార్కు, లూకా, యోహానులు కాలక్రమంలో అమర్చబడ్డాయి. కొన్ని పరిస్థితుల్లో, యిది అసాధ్యమైన పనియన్నట్టు గోచరిస్తుంది. కారణమేమంటే - ఈ నాల్గు సువార్త లేఖికుల ఉద్దేశం క్రీస్తు యొక్క

జీవితాన్ని కాలక్రమంలో చర్చించడంకాదు. అసలు ఆయన జీవిత చరిత్రను వ్రాయడం వారి ఉద్దేశమేకాదు. కాని క్రీస్తు ప్రభువు జీవితానికి సంబంధించిన సమాచారాన్ని తీసికొని - యేసు దేవుని కుమారుడని; మానవ రక్షణకు ఆయన మాత్రమే ఏకైక మార్గమని - జనులను ఒప్పించడానికే వారు ఉద్దేశించారు. అందువలన, సువార్త రచనల ఏ సమన్వయం కూడా నూటికి నూరు పాళ్లు పరిపూర్ణమైనదని చెప్పనొల్లపడదు. అయితే, ''ది ఫోర్ ఫోల్డ్ గాస్పల్'' అనే రచన మాత్రం ఆయా సంభవాలను అంగీకార యోగ్యంగా సమన్వయపర్చుతూ, వాటికి సంబంధించిన యితర లేఖన భాగాలను చక్కగా చర్చించు కొంటూ వచ్చింది. గనుక ఉపదేశకుల్లో ఒక్కొక్కరికి ఆ రచన యొక్క ప్రతిని కొని యిచ్చాం. విద్యార్థులు వారి ప్రతిని వారే కొనుక్కునేలా ప్రోత్స హించాం.

ఈలాటి ప్రోగ్రాముల్లో ఉండే ప్రాథమిక ఉద్దేశం - వ్యక్తిగతమైన బైబిలు పఠనాన్ని ప్రోత్సహించడమే. ఈ పాఠ్య కార్యక్రమాన్ని సిద్ధం చేయడంలో, ''ది ఫోర్ ఫోల్డ్ గాస్పల్'' అనే రచనలోని (హెడ్డింగ్స్) తలరాతలనే వాడినా, క్రీస్తు జీవితానికి సంబంధించిన (Outline) అవుట్ లైన్ చేయడంలో అక్కడక్కడ కొన్ని మార్పులు చేశాను. ప్రతివారానికి దాదాపు అన్నే వచనాలు ఉండేలా లేఖన భాగాలను జాగ్రత్తగా విడదీశాను. ఈ పఠన కార్యక్రమంలో చూడు.

ఈ కార్యక్రమాన్ని కొద్ది నిమిషాలపాటు పరికించి చూడు. దీనిలో 48 వారాలు మాత్రమే చేర్చబడ్డాయి. మిగిలిన నాల్గు వారాల్లో - సువార్త కూడికలు గాని, అతిథి ప్రసంగీకులుగాని ఉండేలా ఉద్దేశించి విడిచి పెట్టడమయ్యింది. సంవత్సరంలో పలుమారులు ఒక క్రొత్త పాఠ్యభాగం మీద ప్రత్యేకాంశం సూచింపబడింది. క్రీస్తు జీవితమనే పాఠ్యాంశానికి అంతరాయం కలుగకుండేలా, సెంట్రల్ చర్చి పెద్దలు యిలాటి ఏర్పాటును కోరారు.

ప్రత్యేకంగా సూచింపబడిన పాఠ్యాంశాలు - ఒకటి, రెండు వారాల ముందు వెనుకల యివ్వబడిన లేఖన భాగాలకు సంబంధించినవే, గృహ నిర్వాహకత్వమనే చర్చనీయాంశానికి అవి సంబంధించినవి. అప్పుడప్పుడు (అవసరాన్ని బట్టి) ముందుగా సూచింపబడిన ఈ పాఠాలను నిలిపి, యితర అంశాలను చర్చించేలా, సంఘపు పెద్దలు ఉపదేశకులను కోరేవారు. ఇలాటి ప్రత్యేకమైన వారాల్లో మాత్రం, క్లాసు (తరగతి)ల్లోని విద్యార్థులు వెనుకబడిన పాఠాలను తామే చదువుకొనేలా ప్రోత్సహింపబడేవారు. (నీవు నీ సొంత సమాచారాన్ని సమకూర్చుకొనేటప్పుడు, ఈ ప్రత్యేకమైన వారాలను - ఈ లేఖన భాగాలను తిరిగి విభజించుకొని -మొత్తానికి 48 వారాలు వచ్చేలా చూచుకో).

ఈ స్టడీ అవుట్‌లైన్ మీద మరొక విషయాన్ని గమనించు. అదేమంటే - 38-39 వారాలకు సంబంధించిన పాఠ్య భాగాలు ఏకంగా కలుపబడ్డాయి. ఇంతకంటే మేలైన

విధానం కనబడలేదు గనుక అవి అలా కలుపబడ్డాయి. అందువలన అక్కడ సూచింపబడిన లేఖన భాగంలో సగభాగం ముందువారంలోను, మిగిలిన సగభాగం తరువాత వారంలోను ఉండునట్లు విభజించేలా ఉపదేశకులు ప్రోత్సహింపబడ్డారు.

వ్యక్తిగత పఠనాన్ని ప్రోత్సహించడానికిగాను, నేను సిద్ధపరచిన వర్క్‌షీటును జీరాక్స్ చేయించి, విషయం చర్చింపబడేటప్పుడు విద్యార్థులు దాన్ని ఉపయోగించు కొనేలా వారికి యివ్వబడింది. ఆ షీటులో ఈ క్రింది హెడ్డింగులున్నాయి: (1) ''పాఠ్యభాగం: అంటే ఈ వారం నేను చదివే పాఠం''; (2) ''ప్రశ్నలు: ఈ లేఖన భాగంలో నాకు అర్థంకానిది ఏదైనా వుందా''. (3) ''యజమానుని కలిసికోడానికి - నా పఠనం ఎలా నాకు సహాయం చేసింది?''; (4) వర్తింపు (ఈ లేఖన భాగాలను బోధిస్తుండగా)నేను చేయవలసిన కర్తవ్యం - యజమానిలా ఉండడానికి ప్రయత్నిండమే.

ప్రతి హెడ్డింగు తరువాత విద్యార్థులు వ్రాసుకొనడానికి అనువుగా కొద్ది ఖాళీ వదలి పెట్టబడింది. ఇంటివద్ద చేయుటకు యివ్వబడిన పనిని విద్యార్థులందరు చేసికొని వచ్చేలా ప్రోత్సహింపబడ్డారు. అంటే - ఆయా అంశాలను గూర్చి ఆలోచించడం; ఖాళీలు పూర్తి చేయడం; పూరించిన షీట్స్ క్లాసుకు తేవడం, వగైరాలు చేసేలా వారు ప్రోత్సహింపబడ్డారు. (తమ యింట జరుపుకునే ప్రార్థనా సమయాల్లో చదవడానికి సూచింపబడ్డ లేఖన భాగాలను చదివి, కలిసి ఖాళీలు పూర్తిచేసేలా కుటుంబాలు సహితం ప్రోత్సహింపబడ్డాయి).

వచనం వెంట వచనాన్ని వివరించడంలో - ఉపదేశకులు చాల సంగతులను చర్చించవలసి యుంటుంది. గనుక, ప్రతివారం యివ్వబడుతున్న సమాచారాన్ని త్వరగా జ్ఞప్తిచేసి, ఆ వారానికి సంబంధించిన లేఖన భాగంలోని కొన్ని వచనాలపైనైనా వివరించడానికి ఎక్కువ సమయాన్ని కేటాయించాలి.

వివాహితులైన యౌవనుల తరగతిలో, వారి స్టడీ షీట్స్‌మీద ఉన్నవాటిని గూర్చి తమ ఆలోచనలను యితరులతో పంచుకొనే అవకాశమిస్తాను. అలాటి సమయంలో ఒకవేళ ప్రశ్న ఏదైనా ఉంటేకూడా, వారు నన్ను క్లాసులో అడుగవచ్చు. ఇలాటి సమయం మంచి సంగతులను చర్చించే అవకాశాన్ని కల్గించింది. క్లాసుల్లో ఎక్కువ సమయం ఈ చర్చ తీసికొంది.

చదవడానికి ముందుగా యివ్వబడిన లేఖన భాగాల మీదనే నా ఆదివారపు ప్రసంగం కట్టబడియుంటుంది. తరుచుగా ఆదివారపు సాయంకాల ప్రసంగాలు కూడా అలాగే ఉంటాయ్ (కొన్నిసార్లు ఆదివారపు సాయంకాల ప్రసంగం, ఉదయపు ప్రసంగాన్ని కొనసాగించినట్టే ఉంటుంది). అనేక పర్యాయాలు బుధవారపు రాత్రి క్లాసులు సహితం - సంవత్సరం పొడుగున జరిగే అంశాలను నొక్కి చెప్పడానికి వినియోగించ బడతాయ్. ఉదాహరణకు - ఒక బుధవారం క్లాసులో కొండమీద ప్రసంగాన్ని చదివాం.

మరో తరగతిలో బుధవారం రాత్రికి మరోవ్యక్తి - ప్రభువైన యేసు యొక్క ఉపమానాలను గూర్చి చర్చించుకొంటూ వచ్చాడు.

ఏది ఎలాగున్నా, నేటి సంఘం యొక్క అత్యవసరతల్లో ఒకటి - మనలో ప్రతి ఒక్కరు క్రీస్తు ప్రభువువలె జీవించడానికి మార్పుచెందడం! సంవత్సరం పొడుగున ఆయన జీవితాన్ని చదవడమనేది దీనికి ప్రారంభమైయుండాలి.

నీవు ఈ ప్రత్యేకమైన ప్రోగ్రాంను ఉపయోగించినా, లేకున్నా, ఈ సంచిక మాత్రం - ''యజమానుని కలిసికో'' డానికి నీకు సహకరిస్తుందని నిరీక్షిస్తున్నాం. అంతేకాదు, ఇతరులు ఆయన్ను కలిసికొనేలా నీవు జరిగించే బైబిలు తరగతుల మూలంగాగాని, ప్రసంగాల మూలంగాగాని - ఈ సమాచారం నీకు తోడ్పడుతుందని తలంచుతున్నాం. ఈ వర్తమానం నీకు సహాయపడినట్లయితే, అది మాకు తెలియజేయకోరుతున్నాం.

డేవిడ్ రోపర్
**అసోసియేట్ ఎడిటర్**
**ట్రూత్ ఫర్ టుడే**

---

సూచన

[1]J.W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel* (Cincinnati, Ohio: The Standard Publishing Co., n. d).